3. సూక్ష్మజీవుల ప్రపంచం

సూక్ష్మజీవుల వల్ల మొక్కల్లో కలిగే వ్యాధులు

1. అధిక దిగుబడినిచ్చే వరి వంగడాల్లో ఎక్కువగా కనిపించే వ్యాధి?

జ. వరి బ్లయిట్ తెగులు లేదా ఎండు తెగులు

2. వరి బ్లయిట్ తెగులు కలుగజేసే బ్యాక్టీరియా ?

జ. జాంథోమోనాస్ ఒరైజే

3. వరి పంటకు బ్లయిట్ తెగులు సోకే సమయం?

జ. జులై– అక్టోబరు మధ్యలో

4. ఏ వ్యాధి వల్ల వరి పంట కాలినట్లు కనిపిస్తుంది?

జ. వరి బ్లయిట్ తెగులు

5. వరి ఆకుల్లో పొడవైన పసుపు లేదా గడ్డి రంగు గీతలు ఏర్పడి కొనలు వంకరగా మారడానికి కారణం?

జ. బ్లయిట్ తెగులు

6. వరి పంటకు అగ్ని తెగులు ఏ సూక్ష్మజీవి వల్ల సోకుతుంది?

జ. పెరిక్యులేరియా ఒవైజా

7. కొనీడియో అనే స్పోర్సును ఉత్పత్తి చేసే సూక్ష్మజీవులు ?

జ. శిలీంధ్రాలు

8. వరిలో ఆకులమీద అండాకార మచ్చలు ఏ వ్యాధిలో కనిపిస్తాయి?

జ. అగ్ని తెగులు

9. గోధుమలో వచ్చే ముఖ్యమైన శిలీంధ్ర వ్యాధి?

జ. కుంకుమ తెగులు

10. గోధుమలో కుంకుమ తెగులు కలగజేసే శిలీంధ్రం?

జ. పక్సినియా గ్రామినిస్

11. చెరకులో ఎర్రకుళ్ళు తెగులు కలగజేసే శిలీంధ్రం?

జ. కొలిటోట్రైకం ఫాల్కేటం

12. వేరు శనగలో ఆకుమచ్చ లేదా తిక్కా తెగులు కలగజేసే శిలీంధ్రం?

జ. సెర్కోస్పోరా అరాకిడికోలా

13. తిక్కా తెగులు శిలీంధ్రం సాంక్రమిక దశ?

జ. కొనిడియో స్పోర్ దశ

14. పంట మొక్కలపై ఏ మందులు చల్లడం ద్వారా శిలీంధ్రం వ్యాధులను నియంత్రించవచ్చు?

జ. ఫంగిసైడ్స్

15. ఆకుల్లో మొసాయిక్ నేల వంటి రంగులు ఏ వ్యాధిలో కనిపిస్తాయి?

జ. వైరస్ వ్యాధిలో

16. వైరస్ వ్యాధి సోకిన ఏ పుష్పాల్లో అందమైన రంగుల తీరులు కనిపిస్తాయి?

జ. ట్యులిప్ పుష్పాలు

17. వ్యాధి సోకిన భాగాల్లోని కణజాలం మరణించి మచ్చలుగా కనిపించటాన్ని ఏమంటారు?

జ. నెక్రోసిస్ క్షయకణజాలము

మానవుడిలో కలిగే వ్యాధులు

18. ఒకరి నుంచి మరొకరికి వ్యాపించే వ్యాధులు?

జ. అంటువ్యాధులు

19. ఓ ప్రదేశంలో అతి వేగంగా వ్యాపించే వ్యాధి?

జ. మహమ్మరి వ్యాధి

20. వ్యాధి లక్షణాలు పైకి కనిపించడానికి పట్టే కాలం?

జ. పొదిగే కాలం

21. మానవుడిలో వచ్చే ముఖ్యమైన వైరస్ వ్యాధులు?

జ. తట్టు, ఆటలమ్మ, గవద బిళ్ళలు, పోలియో

22. రూబియోలా అని ఏ వ్యాధినంటారు?

జ. తట్టు

23. పిల్లల్లో, శరీరంపై తట్టు, జ్వరం, వెలుతురును చూడలేకపోవటం వంటి లక్షణాలు ఉన్న వ్యాధి?

జ. తట్టు

24. తట్టు పొదిగే కాలం?

జ. 10-20 రోజులు

25. సాధారణంగా 10 సంత్సరాల లోపు పిల్లలకు సంభవించే అంటువ్యాధి?

జ. ఆటలమ్మ

26. ఉమ్మనీటి గ్రంధుల వాపు(పెరోటిడ్) ఏ వ్యాధిలో కనిపిస్తుంది?

జ. గవద బిళ్ళలు

27. కిక్కిరిసిన తరగతుల్లో త్వరగా వ్యాప్తి చెందే వ్యాధి ?

జ. తట్టు లేదా పొంగు

28. శిశు పక్షవాతం అని ఏ వ్యాధినంటారు?

జ. పోలియోవ్యాధి

29. పోలియోవ్యాధికి గురయ్యే వ్యవస్థ ?

జ. నాడీ వ్యవస్థ

30. కలరావ్యాధి ఏ బ్యాక్టీరియా ద్వారా వస్తుంది?

జ. విబ్రియో కలరా

31. కలరా సోకిన రోగుల్లో కలిగే స్థితి?

జ. నిర్జలీకరణ స్థితి

32. కలరా సోకిన రోగుల్లో నిర్జలీకరణ స్థితిని ఎలా తొలగించొచ్చు?

జ. సజలీకరణ ద్రావణం తాగించడం వల్ల

33. టైఫాయిడ్ రోగ లక్షణాలు?

జ. విడవని జ్వరం, పొట్టభాగం పల్చగా ఉండటం, నాలుపై పూత

34. టైఫాయిడ్ కలగచేసే బ్యాక్టీరియా?

జ. సాల్మోనెల్లా టైఫి

35. టైఫాయిడ్ నిర్ధారణకు చేసే పరీక్ష ?

జ. వైడాల్ టెస్ట్

36. డిఫ్తీరియా వ్యాధిని కలగజేసే బ్యాక్టీరియా?

జ. కార్ని బ్యాక్టీరియం డిఫ్తీరియా

37. పెర్టుసిస్ వ్యాధిని కలగజేసే బ్యాక్టీరియా ?

జ. బోర్డిటెల్లా పెర్టుసిస్

38. ఉఫ్ అనే శబ్దంతో విడవని దగ్గు ఏ వ్యాధి లక్షణం?

జ. పెర్టుసిస్ లేదా కోరింత దగ్గు

39. ధనుర్వాతం కలగజేసే బ్యాక్టీరియా?

జ. క్లాస్ట్రీడియం టెటనై

40. వ్యాధికారక బ్యాక్టీరియాలు గాయాల ద్వారా శరీరంలోకి ప్రవేశించి కలిగించే వ్యాధి ?

జ. ధనుర్వాతం

41. క్షయవ్యాధిని కలగజేసే బ్యాక్టీరియా?

జ. మైకోబ్యాక్టీరియా ట్యుబర్‌కులోసిస్

42. క్షయవ్యాధిని కలిగించే బ్యాక్టీరియా మానవుడిలో ఏ అవయవంలో నివసిస్తుంది?

జ. శ్వాసకోశాలు

43. కుష్టువ్యాధికి కారణమైన బ్యాక్టీరియా?

జ. మైకో బ్యాక్టీరియం లెప్రె

44. ఏ ప్రోటోజోవా జీవి వల్ల మానవుడిలో జిగట విరేచనాలు(అమీబియాసిస్) కలుగుతుంది?

జ. ఎంటమీబా హిస్టాలిటికా

45. మలేరియా వ్యాధి కలగజేసే పరాన్నజీవి?

జ. ప్లాస్మోడియం

46. మలేరియాను వ్యాప్తి చేసే వాహక జీవి?

జ. ఆడ ఎనాఫిలస్ దోమ

47. డిపిటి వాక్సిన్ ఏ వ్యాధులు రాకుండా ఇస్తారు?

జ. డిఫ్తీరియా, పెర్టుసిస్, టెటనస్

48. గాలి ద్వారా వ్యాపించే వ్యాధి?

జ. క్షయ

49. నీటి ద్వారా వ్యాపించే వ్యాధులు?

జ. కలరా, టైఫాయిడ్, అమీబియాసిస్

50. ప్రత్యక్ష తాకిడి వల్ల వచ్చే వ్యాధులు?

జ. గజ్జి, తామర

51. పలుమార్లు వచ్చే ఓ వ్యాధిని ఎదుర్కోడానికి ప్రతినిరోధకత చూపే శక్తి?

జ. అసంక్రామ్యత

52. పుట్టుకతో వచ్చే అసంక్రామ్యత?

జ. సహజ అసంక్రామ్యత

53. ఆఫ్రికా వాసులు ఏ వ్యాధులకు ప్రతినిరోధకతను చూపుతారు?

జ. ఎల్లో జ్వరం, జిగట విరేచనాలు

54. భారతీయులు ఏ వ్యాధులకు తక్కువ ప్రతినిరోధకతను కలిగి ఉంటారు?

జ. జిగట విరేచనాలు, ఎల్లో జ్వరం

55. సూక్ష్మజీవుల శరీరంపై ఉండే నిర్మాణాలు ?

జ. ప్రతిజనకాలు(ఆంటిజెన్స్) అనే ప్రోటీన్‌లు

56. మానవుడి శరీరంలో ఉండే నిర్మాణాలు ?

జ. ప్రతిరక్షకాలు(ఆంటిబాడీస్)

57. ప్రతిదేహాలు దేని నుంచి ఉత్పత్తి అవుతాయి?

జ. ప్లాస్మా నుంచి

58. వాక్సినేషన్ పద్ధతిని కనిపెట్టిన శాస్త్రవేత్త ?

జ. ఎడ్వర్డ్ జెన్నర్,

59. జంతువుల రక్తం నుంచి తీసిన సీరాన్ని టీకాలుగా ఉపయోగించే పద్ధతి?

జ. సాత్విక అసంక్రామ్యత

60. అమీబియాసిస్ వ్యాధి లక్షణాలు?

జ. కడుపునొప్పి, రక్తంతో కూడిన నీళ్ళ విరేచనాలు

61. రోగి మెడ, దవడ కండరాలు బిగుసుకుపోయి బాధపెట్టడం ఏ వ్యాధి లక్షణం?

జ. టెటనస్

62. అతి నెమ్మదిగా వ్యాపించే వ్యాధి?

జ. క్షయ

63. గొంతునొప్పి, శ్వాస తీసుకోవటం కష్టమై మరణం సంభవించడం, ఏ వ్యాధి లక్షణం ?

జ. డిఫ్తీరియా(అంగుటి వాపు)

64. క్షయవ్యాధి నుంచి రక్షించడానికి చిన్న పిల్లలకు ఇచ్చే టీకా?

జ. బిసిజి

65. బయోగ్యాస్ ఉత్పత్తిలో ఉపయోగపడే బ్యాక్టీరియా?

జ. మిథనోజెనిక్ బ్యాక్టీరియా

66. మొక్కల్లో వైరస్ వల్ల వచ్చే వ్యాధులు ?

జ. 1) కొబ్బరి – వేరువిల్ట్ 2) చీని, బత్తాయిలో – ట్రిస్టిజా వ్యాధి

3) వేరుశనగ – మొవ్వ కుళ్ళు తెగులు 4) మిరప – వెర్రితల తెగులు

67. జంతువుల్లో వైరస్ వల్ల వచ్చే వ్యాధులు ?

జ. 1) కోళ్ళు – బర్డ్ ఫ్లూ 2) పాడి పశువులు – గాలి కుంటు వ్యాధి, చీడ పారుడు

3) గొర్రెలు – నీలినాలుక వ్యాధి, మశూచి

68. మొక్కల్లో బ్యాక్టీరియా వల్ల వచ్చే వ్యాధులు ?

1) వరి – ఎండు తెగులు 2) నిమ్మ – గజ్జి తెగులు

3) మిరప – ఆకుపచ్చ తెగులు 4) క్యాబేజీ – నల్లకుళ్ళు తెగులు

69. జంతువుల్లో బ్యాక్టీరియా వల్ల వచ్చే వ్యాధులు?

జ. 1) పాడి పశువులు – పొదుగు వాపు వ్యాధి, గొంతువాపు వ్యాధి

2) గొర్రెలు – ఆంత్రాక్స్, పారుడు వ్యాధి, చిటుకు వ్యాధి